


## సిఎమ్ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలి

3

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం । 6 । జూన్ । 2025 పేజీలు 6

# 'నిశిత' సిత్రాలు..!





ప్రజాజ్యోతి గ్రౌండ్ రిపోర్టు






పూర్తి కథనం 6వ పేజీలో

"నిశిత"ంగా పరిశీలిస్తే నిర్ఘాంత పోవాల్సిందే..!

మా స్కూల్ కు అనుమతి ఉందంటూ ..

సగం లేఖ పంపిన వైనం

ఆనక.. ఇదీ తొలగింపు

నిబంధనలకు విరుద్ధం ఫీజు వసూళ్లు?

"శ్రీచైతన్య"ది అదే దారి

జిల్లా అధికారులకు విద్యార్థి సంఘాల ఫిర్యాదు

అనుమతి లేకున్నా... కరపత్రాల్లో ఉన్నట్లు ప్రచారం





# నిబంధనలకు లోబడే ఇందిరమ్మ నిర్మాణాలు

## అధికారులతో హౌసింగ్ డీఈ సుభాష్

**నాగిరెడ్డిపేట జూన్ 5(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని హౌసింగ్ డీఈఈ సుభాష్ తెలిపారు. గురువారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు ప్రభుత్వ నుంచి బిల్లులను పొందాలని సూచించారు. గోడల నిర్మాణం పూర్తి కాగానే స్లాబ్ వేయాలి.. గోడలకు స్లాబ్ కు మధ్యలో గ్యాప్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నూతనంగా నిర్మాణం చేసే ముందు పక్క ఇంటికి సుమారు ఒక ఫీట్ దూరంలో నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎల్పీవో సురేందర్, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఏఈ అశోక్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పై అవగాహన ఉండాలి

నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 5 : ప్రపంచం పర్యావరణ పై అవగాహనా దినోత్సవకార్యక్రమలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ లో ని నిజామాబాదు రైల్వే స్టేషన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవా లలో భాగంగా నేడు చివరిరోజు కార్యక్రమం హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగం గా డివిజనల్ వైద్యాధికారి దీప ఆధ్వర్యంలో పర్యావరణపరిరక్షణ కై పాటుపడుతామని దక్షిణ మధ్య రైల్వే లో వివిధ శాఖధికారులు ప్రతిజ్ఞ చేశారు అనంతరం ప్రయాణికుల అవగాహన నిమిత్తం సెల్ఫీ పాయింట్, ర్యాలీ, సంతకా లాసేకరణ, కర పత్రాల ద్వారా, పలువిధములైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీ ప్రేమ సాగర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కై నిజామాబాదు రైల్వే కాలనీ పరిధిలో నేడు 50 పండ్లమొక్కలు, 20 పూలమొక్కలు పాతి పెట్టాము అని తెలియచేశారు. గత నెల 22 వతేదీ నుండి నేటి వరుకు ఈ కార్యక్రమం లో పాల్గొని సహకారమందించిన పాత్రికేయులకు ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రేమ సాగర్, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ , సీనియర్ సెక్షన్ ఇంజనీర్ జనార్దన్ ,రైల్వే రక్షక దళ ఉప ఇన్స్పెక్టర్ మరియు, సిబంది, రైల్వే చైల్డ్ హెల్ప్ డెస్క్ సిబంది సోని, ధర్మసింగ్, హౌస్ కీపింగ్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతి రెడ్డి

**ధర్పల్లి,జూన్ 05(ప్రజా న్యూస్)** మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండకు చెందిన వర్జ్యకు అనారోగ్యానికి గురయ్యారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి స్పందించి వారికి సర్జరీ కోసం నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసిని అందించారు. ఎమ్మెల్యే బాధితుని అభ్యర్థన స్పందించిన ఆయనకు సహాయం చేసినందుకు ఎమ్మెల్యే కు బాధిత కుటుంబ సభ్యుల నుండి, ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, ఏఎంసీ డైరెక్టర్ మంత్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమాల్పూర్ గణేశ్ కు "హరిదా తెలంగాణ" పురస్కారం

## తెలంగాణకు శాపం కానున్న బనకచర్ల : జామల్పూర్ గణేష్




**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 5:** తెలంగాణకు తీవ్ర నష్టం చేసే బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని, తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు కావలసిన మరమ్మత్తులు చేసి పునరుద్ధరించాలని సీనియర్ జర్నలిస్ట్ జమాల్పూర్ గణేష్ అన్నారు. బుధవారం రాత్రి స్థానిక కేర్ డిగ్రీ కళాశాలలో హరిదా రచయితల సంఘం ఏర్పాటు చేసిన తెలంగాణ ఆవిర్భావ మహోత్సవ సభలో ఆయన మాట్లాడారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రజలంతా ఈ రెండు అంశాలలో ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఏ నీళ్ల కోసం అయితే తెలంగాణ ఉద్యమం జరిగిందో మళ్లీ ఈ సందర్భంలో మరో ఉద్యమానికి తెర తీయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. మేధావులు రాజకీయ శక్తులు కలిసి పోరాడాలని, ఈ అంశాలు తెలంగాణ ఆత్మతో ఆలోచిస్తేనే అర్థమవుతాయని ఆయన వివరించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత నిర్వహించిన మహాధర్నా బనకచర్ల అంశాన్ని చర్చనీయాంశంగా చేసిందని అన్నారు. పాలకుల పట్ల ఎవరి ధోరణి వారిదైనా బనకచర్ల తెలంగాణను ఎడారి చేస్తుందని, కాళేశ్వరం తెలంగాణకు ఎంతో మేలు చేసే ప్రాజెక్టు అని ఈ రెండు అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదికతో కలిసి హరిదా రచయితలు నిజామాబాద్ నుంచి బాసర వరకు చేసిన పాదయాత్ర, కలాల కవాతు వంటి కార్యక్రమాలు తెలంగాణ ఉద్యమంలో ముఖ్య ఘట్టాలని గుర్తు చేసుకున్నారు. జిల్లా తెలంగాణ ఉద్యమంలో సాహిత్య ఉద్యమాన్ని సమాంతరంగా హరిదా రచయితల సంఘం నడిపిందని అభినందించారు.

జర్నలిస్టుగా తెలంగాణ ఉద్యమంలో సబ్బండవర్ణాలను భాగస్వాములుగా చేయడంలో జమాల్పూర్ గణేశ్ నిర్వహించిన పాత్ర ఆదర్శనీయమని ఆయన నిత్య చైతన్య శీలి అని హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. మేధావులు, రాజకీయ నాయకులు, కవులు, కళాకారులు, ప్రజా సంఘాలు ఇలా అందరితో మంచి సంబంధాలు కలిగి ఉండి ఉద్యమ ఉధృతికి జమాల్పూర్ గణేశ్ అందించిన తోడ్పాటు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ సంవత్సరం గణేశ్ కు " తెలంగాణ ఆవిర్భావ మహోత్సవ పురస్కారాన్ని" అందజేయడం గర్వకారణంగా భావిస్తున్నట్టు తెలిపారు. సీనియర్ కవి పంచరెడ్డి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిజంలో ప్రమాణాలు నెలకొల్పిన వ్యక్తి గణేశ్ అని, ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని అభినందించారు. తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణకు జరిగిన అన్యాయంపై సంపూర్ణ అవగాహన కలిగి తోటి ఉద్యమకారులను, ప్రజలను ఉత్తేజ పరచడంలో జమాల్పూర్ గణేశ్ కీలకపాత్ర పోషించాడని అన్నారు. తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం కన్వీనర్ తిరుమల శ్రీనివాస్ ఆర్య మాట్లాడుతూ వార్తలు రాయడంలో గణేశ్ శైలి ప్రత్యేకమని కొనియాడారు. ప్రముఖ కవి దారం గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను తెలియజేస్తూ ఆయన రాసిన వార్తలు వ్యాసాలు కొత్త విషయాలు తెలియజేశాయని అన్నారు. ఇందూరు యువత అధ్యక్షులు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ ఉద్యమంలో గణేష్ పెద్దన్న పాత్ర పోషించాడని తన అనుభవాలను తెలియజేశాడు. సీనియర్ జర్నలిస్టు గంగాదాసు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర ఇంత గొప్పదో జమాల్పూర్ గణేశ్ అనుభవాలు తెలియజెప్పుతాయని అన్నారు. సీనియర్ న్యాయవాది తెలంగాణ ఉద్యమకారుడు అంతడుపుల ఆశా నారాయణ మాట్లాడుతూ తెలంగాణ విద్యావంతుల వేదిక ద్వారా మేధావులను కూడగట్టడంలో తనలాంటి వారిని ప్రోత్సహించడంలో జమాల్పూర్ గణేశ్ ఆదర్శంగా ఉన్నాడని అన్నారు. నవీపేట్ జేఏసీ చైర్మన్ డాక్టర్ సల్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యమంలో ఎంతమంది పాల్గొన్నా వారిని సమన్వయ పరిచిన వారి గొప్పతనం మాటల్లో చెప్పలేని జమాల్పూర్ గణేశ్ సమన్వయకర్తగా ఉద్యమాన్ని ప్రతి పల్లెలోకి చేర్చాడని అన్నారు. ప్రముఖ కవి గాయకుడు సిర్పలింగం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కాలంలో అనేకమంది కళాకారులను ఆహ్వానించి ధూంధాంలను నిర్వహించడం ద్వారా నిజామాబాద్ జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి గుత్ప ప్రసాద్, నాగనాథ్ థామస్కర్, రాయల మధు, బంగ్లా సాయిలు, డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్, వినయ్, సిర్పలింగం, డాక్టర్ సల్ల సత్యనారాయణ, తిరుమల శ్రీనివాస్ ఆర్య, రూపేశ్ కుమార్, నరాల సుధాకర్, పంచ రెడ్డి లక్ష్మణ్, దారం గంగాధర్, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, కిరణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు జమాల్పూర్ గణేశ్ కు "హరిదా తెలంగాణ ఆవిర్భావ మహోత్సవ పురస్కారాన్ని" అందజేసి ఘనంగా సత్కరించారు.

# అంబేద్కర్ విగ్రహ దాతకు సన్మానం

**నవీపేట్, ప్రజాజ్యోతి, జూన్ 5:** నిజామాబాదు జిల్లా, నవీపేట్ మండలం,అబ్బాపూర్ (బి ) గ్రామంలో బుధవారం రోజున విశ్వ రత్న, భారత రాజ్యాంగా నిర్మాత, డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు విగ్రహ దాత దళిత ఉద్యమ నేత, దళిత రత్న అవార్డు గ్రహిత, ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ అన్న బెండ రాజు శోభా దంపతులకు ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు, తెలుపుతూ దంపతులకు ఘనంగా సన్మానిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ ఎన్ ఈశ్వర్ న్యాయవాది, గౌరవ అధ్యక్షులు పరిమి కోటేశ్వరరావు, కో కన్వీనర్స్ నీరడి రవి, సింగడే పాండు, సలహాదారులు వాగమారే సూర్యకాంత్, భీంరావ్, తదితరులు పాల్గొన్నారు.





# చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ

**నిజామాబాద్ క్రైం, ప్రజాజ్యోతి, జూన్ 5 :** బక్రీద్ పండుగ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని అంతరాష్ట్ర చెక్ పోస్ట్ లను కట్టుదిట్టమైన ఏర్పాటు చేసారు. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం బోధన్ సబ్ డివిజన్ పోతంగల్ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సాయి చైతన్య మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిక్కచ్చిగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అక్రమంగా పశువుల ను తరలించడం జరగకూడదని అన్నారు. ప్రతీ వాహనానికి గల కాగితాలు తనిఖీ నిర్వహించా లని తెలియజేశారు. అనంతరం వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో బోధన్ ఎ.సి.పి. శ్రీనివాస్, రుద్రూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ , కోటగిరి ఎస్ఐ సునీల్ చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామదేవతలకు బోనాలు

సదాశివ నగర్ ప్రజా జ్యోతి జూన్ 5 సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో గురువారం రోజు గ్రామ దేవతలకు బోనాలు తీసినట్టు గ్రామస్తులు తెలిపారు నల్ల పోచమ్మ ముత్యాలమ్మ పోచమ్మ మైసమ్మ నాయకమ్మ ఘనంగా బోనాలు నిర్వహించారు అందులో భాగంగా గ్రామంలో ప్రతి ఇంట నుండి బోనం తీస్తారని తెలిపారు దర్భంగా మహిళలు ఉపవాసంతో ఉంటూ బోనం నెత్తిన పెట్టుకొని శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవతల నైవేద్యాలు సమర్పించి ముక్తులు చెల్లించుకున్నారు గ్రామస్తులందరూ సుఖసంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని వర్షాలు బాగా కురవాలని పాడిపంట పిల్ల పాపలందరూ బాగుండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కుల దుస్తులు పెద్దలు వివిధ పార్టీ నాయకులు మహిళ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేసి ఇవ్వాలి

## లేనిచో కఠిన చర్యలు తీసుకోబడును-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 5** మిల్లర్లు సి ఎమ్ ఆర్. డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని అలాగే బ్యాంక్ గ్యారెంటిలు సమర్పించాలని ఆదేశించారు. ఐ డి ఒ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌరసరఫరాల అదికారులతో సి ఎమ్ ఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం రబీ 2023-24 27 జూలై 2025 వ తేదీ వరకు గడువు ఇచ్చిందని పెండింగ్ సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని, నిర్ణీత సమయానికి సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సి ఎమ్ ఆర్. డెలివరి చేయని మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 100 శాతం సి ఎమ్ ఆర్. డెలివరి చేయాలని మిల్లులకు అలాగే 100% సి.ఎం.ఆర్. పూర్తి చేసేల అధికారులు ప్రణాళిక తయారు చేయాలనీ గడువులోగా సి.ఎం.ఆర్. అందించాలని మరియు బ్యాంక్ గ్యారెంటిలు వారం లోగ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా రైస్ మిల్లర్ కార్యవర్గం, జిల్లాలోని బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ స్వామి యంత్ర - మూర్తి ప్రతిష్టాపన

## హాజరైన ప్రభుత్వ సలహాదారు

**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 5.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి యంత్ర - మూర్తి ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ సబీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్త మార్కండేయ స్వామి యంత్ర - మూర్తి ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. శివుడి అనుగ్రహం ద్వారా మార్కండేయుడు చిరంజీవి అయ్యాడన్నారు. శివుని శక్తి భక్తుడి భక్తిని ప్రదర్శిస్తుందనీ , భగవంతునిపై నమ్మకం ఉంటే, ఎవరూ మరణం గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. నేను ముస్లిం ఐనా మార్కండే యుడు నాతో సేవ చేయించు కుంటున్నాడు నేను సేవా చేస్తున్నాను ఈ దేవునికి లేని ఆసమానతలు మామూలు భక్తులము మనకెందుకు అసమానతలు అన్నారు. అందరు కలిసిమెలిసి ఉండి మన సంఘాన్ని, మన సమాజాన్ని ముందుకు తీసుకెళ్దాం, అభివృద్ధి చేసుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 8న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక



**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, జూన్ 5:** నిజామాబాద్‌లోని పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక సంఘం ఆధ్వర్యంలో 7వ పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక ను జూన్ 8, 2025 (ఆదివారం) ఉదయం 11:00 గంటల నుండి నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి విజయలక్ష్మి గార్డెన్స్, వినాయక్‌నగర్, నిజామాబాద్ వేదిక కానుంది. వధూవరుల ఎంపికను సులభతరం చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ వేదికలో రిజిస్ట్రేషన్ ఉచితం అని, పాల్గొన్న వారికి భోజన వసతి కూడా కల్పిస్తామని సంఘం అధ్యక్షులు దాసరి నర్సింలు తెలిపారు. తమ బంధుమిత్రులలో పెళ్ళి వయస్సు వచ్చిన అమ్మాయిలు/అబ్బాయిల పేర్లను నమోదు చేసుకొని, తీసుకురావాలని కోరారు.శ్రీ మార్కండేయ మహర్షి ట్రస్ట్ ద్వారా ఉచిత వివాహాలు కూడా చేయబడునని, వేదిక జరిగిన నెల రోజుల్లోపు సంప్రదించవచ్చని సంఘం పేర్కొంది. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం కార్యవర్గం సభ్యులు కోరారు. దాసరి నర్సింలు (అధ్యక్షులు), మైసల నారాయణ (ప్రధాన కార్యదర్శి), దిండిగల్ల శంకర్ (కోశాధికారి)తో పాటు ఉపాధ్యక్షులు బొట్టు వెంకటేష్, సంయుక్త కార్యదర్శులు (బీమర్తి సురేందర్, పల్నాటి రఘు సహా), ఆర్గనైజింగ్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. మరిన్ని వివరాలకు: 94400 91895, 98480 47026, 73863 23505 నంబర్లను సంప్రదించవచ్చు.



# మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ

**రెంజల్, జూన్ 05(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలో గురువారం మైనార్టీ గురుకుల పాఠశాలను ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభ నేపథ్యంలో వంటశాలలోని వంట పాత్రలు సామాగ్రిని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో విషపురుగులు దరిచేరకుండా సూచి శుభ్రతను పాటించాలని గురుకుల పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చెత్త చెదారము నిండి ఉన్న ప్రదేశాలనుండి దోమలు, ఈగలు, క్రిము కీటకాల, ద్వారా విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అర్షియా, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 5.** గురువారం బంద రామేశ్వర పల్లి వాగు నుంచి అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి సందర్భంగా మాచారెడ్డి మరియు పాల్వంచ మండల ప్రజలకు ఏమనగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకొనబడును




# నేడు వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక

## కామారెడ్డి డివిజనల్ ఇంజనీర్ కళ్యాణ్ చక్రవర్తి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6.** చైర్ పర్సన్ సిజేరఫ్-2, నిజామాబాద్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై కలెక్టరేట్ సబ్ స్టేషన్ లో శుక్రవారం లోకల్ సదస్సు నిర్వహించడం జరుగుతుందనీ దీనిని విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని కామారెడ్డి డివిజనల్ ఇంజనీర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను చైర్ పర్సన్, ఫోరం మెంబర్స్ కు విన్నవించుకునేందుకు వినతిపత్రం స్వీకరించబడును అన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1.00 వరకు నిర్వహించబడుతుందని వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని వినియోదారుల వినియోగించుకోవాలన్నారు.



# భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు మోదీ కృషి

## కిసాన్ మహిళా మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి



**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూన్ 5.** కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకొని 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం - సంకల్ప సహకారం కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిసాన్ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తి మాట్లాడుతూ దేశం నరేంద్ర మోడీ ప్రధాని పదవి చేపట్టిన నాటి నుండి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఈ 11 సంవత్సరాలలో భారత్ 3 వ ఆర్థిక శక్తిగా అభివృద్ధి చెందిందని అన్నారు. డిఫెన్స్ విభాగంలో అత్యంత పటిష్టంగా మారిందని ఆపరేషన్ సింధూర్ దీనికి ఉదాహరణ అని అన్నారు. దౌత్య పరంగా ఇప్పుడు భారత అన్ని దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా బలమైన మిత్ర పక్షంగా ఎదిగిందని అన్నారు. ఇంటా బయట అందరి మన్ననలు పొంది భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దే ప్రయత్నం లో నరేంద్ర మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని బూత్ స్థాయిలో అందరికీ వివరించే విధంగా రాష్ట్ర శాఖ కార్యక్రమాల రూపకల్పన చేసిందని వాటిని గ్రామ స్థాయిలో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు బీ బి పాటిల్, మాజీ ఎమ్మెల్యే అరుణా తార, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రంజిత్ మోహన్, పైలా కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు,రాము అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి, లింగారావు నాయకులు వేణు, సంతోష్ రెడ్డి, బాల్ రాజు, అనిత, సంధ్య, పాల్గొన్నారు.

## యోగాపై అవగాహన



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 5** అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకలో భాగంగా నేడు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం, రూమ్ నంబర్ 25 లో ఉదయం 7 నుంచి 8 వరకు యోగ సాధన, యోగ లాభాలపై అవగాహన కార్యక్ర మం నిర్వహించబడుతుందని ఆయుష్ విభాగం డిపిఎం ఆకుల శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నేచురోపతి వైద్యాధికారి డా. జి. దేవయ్య పర్యవేక్షణలో జరుగుతుందని అన్నారు. జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఎన్జీవో ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని, యోగ వల్ల లభించే ఆరోగ్య లాభాలు తెలుసుకుని విజయవంతం చేయాలని కోరారు.




## దరఖాస్తుల స్వీకరణ

### రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి.రవికాంత్

**రామారెడ్డి జూన్ 5 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని గిద్ద గ్రామంలో ఏర్పాటుచేసిన భూ సమస్యల పరిష్కార వేదిక గ్రామపంచాయతీ ఆవరణలో సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సదస్సుకు ఇన్చార్జిగా ఆర్ఐ రవికాంత్, రైతుల ద్వారా వారి సమస్యలు తెలుసుకుని గిద్ద గ్రామంలో సుమారు 63 దరఖాస్తు ఫారాలు స్వీకరించినట్లు తెలిపారు.



## పట్టా భూమి గుర్తించాలని రైతుల ఆందోళన

**నిజాంసాగర్ జూన్ 5 ప్రజాజ్యోతి** ఈ బోరు బావి పైనే ఆధారపడ్డాం ఇప్పుడు పంట పండించేది ఎలా, పూట గడిచేది మరి ఎలా అని ఓ రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామ ఊర చెరువు కబ్జాకు గురైందని సంబంధిత అధికారులు జెసిబి సహాయంతో హద్దులను తవ్విస్తున్నారు. కాగా రైతుల పట్టా భూమి నుండి హద్దులు తీస్తున్నారని పలు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎంతో ఖర్చు చేసి బోర్ బావులను తవ్వించుకున్నాం ఇప్పుడు మా పొట్ట కొట్టదని ఓ రైతు కుటుంబం కోరింది. ఇప్పుడు వాటిని తీసేయాలంటే ఎలా అని రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. జేసిబి ఆందోళన చేయడంతో ఘటన స్థలానికి చేరుకున్నారు. ఉన్నత అధికారులు స్పందించి మళ్ళీ సర్వే చేసి న్యాయం చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

## పర్యావరణ దినోత్సవ ర్యాలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 5 (ప్రజాజ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో పోర్ట్ విలేజ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు. దీంట్లో భాగంగానే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణం డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ వారి సహకారంతో గురువారం దోమకొండలో నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జిల్లా అడవిశాఖ అధికారి నికిత, రేంజ్ ఆఫీసర్ దివ్యశాఖ సిబ్బంది హాజరయ్యారు. పర్యావరణం పెంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ గురించి చైతన్య పరిశోధనలతో పాటు అటవీ శాఖ వారు పండ్ల మొక్కలను 170 కుటుంబాలకు అందించడం జరిగింది. ప్రజల్లో పర్యావరణ సమస్యలపై అవగాహన పెరిగే అవకాశం ఉంటుందన్నారు. వాయు, కాలుష్యం, నీటి కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, వన్యప్రాణుల సంక్షోభం, వాతావరణ మార్పులు, ప్రకృతిని కాపాడే చర్యలకు ప్రోత్సహం ప్రభుత్వాలు సంస్థలు విద్యార్థులు, సాధారణ ప్రజల పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయడానికి ఒక ప్రేమ ఉన్నదా తీసుకోవాలన్నారు. ఇది ఒక అంతర్జాతీయ కార్యక్రమం కాబట్టి ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ఒకే లక్ష్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు సురక్షితమైన ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించడం ప్రతి సంవత్సరం ఓ థీమ్, ప్రతి సంవత్సరం ఓ ప్రత్యేకమైన థీమ్ ఉంటుందన్నారు. ఈ సంవత్సరం ప్లాస్టిక్ నియంత్రణ అంశాన్ని విపులంగా తెలియజేశామని అన్నారు. సమాజం వల్ల మన బాధ్యత మొక్కలు నాటడం,, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటిని పరిరక్షించడం, పునర్వినియోగ సామాగ్రిని ఉపయోగించడం, బయో విజ్ఞతను కాపాడడం ప్రపంచ పర్యావరణ దినోత్సవం మనకు గుర్తు చేసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే భూమి మన ఇంటి వల్లే దాని కాపాడడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ పోర్ట్ %ఱ% డెవలప్మెంట్ అధికారి బాబ్జి, గణేష్, ప్రజా ప్రతినిధులు,, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.







## విద్యుత్ ఆదా చేయండి

### శ్రీ ముషారఫ్ ఫరూఖీ ఐఏఎస్, సీఎండి



**రామారెడ్డి జూన్ 5 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా విద్యుత్ ఆదా చేయండి పర్యావరణాన్ని కాపాడండి. సందర్భంగా మనం విద్యుత్ ఆదా మీద దృష్టి సారించడానికి ఇది ఒక గొప్ప అవకాశం. మనం ఉపయోగించే విద్యుత్ లో ఎక్కువ భాగం బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది, కాబట్టి విద్యుత్ ఆదా చేయడం కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుంది. విద్యుత్ ను ఆదా చేయడం పర్యావరణంపై ఒత్తిడిని తగ్గించడానికి ఒక ముఖ్యమైన మార్గం. కింద పేర్కొన్న సులువైన విద్యుత్ ఆదా పద్ధతులను అవలంబించడం గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని టీజీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ తెలిపారు.

**ఎల్ఈడి బల్బులను వాడండి...!**

సాంప్రదాయఇన్కాండసెంట్ (బుగ్గ బల్బు) లేదా సి ఎఫ్ ఎల్,బల్బులను ఎల్ఈడి,లైట్లతో మార్పు చేయండి, ఇవి 75-80% తక్కువ విద్యుత్ ను వినియోగిస్తాయి. పనిచేయని పరికరాలను అన్ ప్లగ్ చేయండి...!

మొబైల్ ఛార్జర్లు, టీవీలు, మైక్రోవేవ్ల వంటి పరికరాలు ప్లగ్లో ఉన్నప్పుడు ఫాంటమ్ పవర్ను వినియోగిస్తాయి. పవర్ స్ట్రిప్లను ఉపయోగించండి లేదా పరికరాలను అన్ప్లగ్ చేయడం మంచిది.సీలింగ్ ఫ్యాన్లు,ఎసిలను మెరుగ్గా ఉపయోగించండి సీలింగ్ ఫ్యాన్లను సరైన వేగంతో సెట్ చేయండి.ఎయిర్ కండిషనర్ల కోసం, బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) సిఫారసు చేసిన 24-26ళీ%జ% ఉష్ణోగ్రతలను సెట్ చేయడం ద్వారా ఫిల్టర్లను నెలవారీగా శుభ్రం చేయాలి.

**బీఈఈ స్టార్-రేటెడ్ ఉపకరణాలను..!**

రిఫ్రిజిరేటర్లు,ఎసిలు, వాషింగ్ మెషీన్లు వంటి 5-స్టార్ లేదా హై-స్టార్ రేటింగ్ ఉన్న ఉపకరణాలను ఎంచుకోండి, ఇవి తక్కువ విద్యుత్ ను వినియోగిస్తాయి.

**సౌరశక్తిని ఉపయోగించండి..!**

గ్రిడ్విద్యుత్ పై ఆధారపడటాన్ని తగ్గించడానికి సోలార్ వాటర్ హీటర్లు లేదా రూఫ్టాప్ సోలార్ ప్యానెల్స్ ను ఏర్పాటు చేసుకోవాలి.సహజ కాంతి మరియు వెంటిలేషన్ను గరిష్టంగా ఉపయోగించండి. రోజు సమయంలో కిటికీలు మరియు కర్టెన్లను తెరవడం ద్వారా లైటింగ్ అవసరాలను తగ్గించండి. ఫ్యాన్ లేదా ఎసి ఉపయోగాన్ని తగ్గించడానికి క్రాస్-వెంటిలేషన్తో ఇళ్లను రూపొందించండి.

**విద్యుత్-ఆదా మోడ్లను ఉపయోగించండి...!**

కంప్యూటర్లు, టీవీలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పవర్-సేవింగ్ సెట్టింగ్లను ఎనేబుల్ చేయండి. ఇది పట్టణ ప్రాంతాల్లో గాడ్జెట్ వినియోగం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ముఖ్యంగా సంబంధితమైనది. ప్రజా శ్రేయస్సు మేరకు ప్రజలకు తన అభిప్రాయాన్ని తెలిపారు.

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి

# మూడు రోజులు గడిచిన ఆన్లైన్ చేయలే




### - ఆ పోలీస్ స్టేషన్లో దాడి జరిగిన సివిల్ పంచాయితే. ?

- రాజకీయ పలుకుబడి ఉంటేనే ఆ పోలీస్ స్టేషన్లో పనులు.?

- వెలుగులోకి వచ్చింది ఒకటే, రానివి ఎన్నో.?

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 5.** కామారెడ్డి జిల్లాలోని కొన్ని పోలీస్ స్టేషన్లో వ్యక్తులపై దాడులు జరిగిన అవి సివిల్ పంచాయతీ అంటూ కామారెడ్డి జిల్లాలో కనిపించని ఫ్రెండ్లీ పోలీస్ అంటోన్న ప్రజలు. పోలీస్ స్టేషన్కు వెళితే రాజకీయ పరపతి లేదా డబ్బు ఉంటేనే అక్కడ న్యాయం జరుగుతుందని జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. కామారెడ్డి జిల్లాలోని బిబిపేట పోలీస్ స్టేషన్ లో ఈనెల మూడవ తేదీన తనపై దాడి జరిగిందని తనకు గాయాలయ్యాయని 100 కు డయల్ చేయగా బిబిపేట పోలీసులు వచ్చి తనకు అయిన గాయాల ఫోటోలు తీసుకున్నారని అదే రోజు బిబిపేట పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన ఈనెల 5 వరకు కూడా ఆన్లైన్ చేయలేదని బాధితురాలు పేర్కొంటున్నారు. మండలంలోని జనగామ గ్రామానికి చెందిన డాకూరి సుజాత మోహన్ లకు తమ ఇంటి వెనకాల వృధా నీరు పోవడానికి 1992 సంవత్సరంలో అదే గ్రామానికి చెందిన మద్దూరి కృష్ణారెడ్డి అనే వ్యక్తి వద్ద గజం వెడల్పుతో 65 గజాల పొడవు స్థలాన్ని కొనుగోలు చేశారు. అప్పటినుండి తన ఇంటి నుండి వృధా నీరుతో పాటు వర్షపు నీరు సైతం ఆ మోరిగుండానే బయటకు వెళుతూ ఉండేదని ఈమధ్య డాకూరి శ్రీనివాస్, పాత రాజు ( ప్రస్తుత బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ) అనే వ్యక్తిలు అట్టి మోరి స్థలాన్ని కబ్జా చేసి నీరు పోకుండా చేసి తమకు ఇబ్బంది కలిగించడంతో ఇదేమిటని ప్రశ్నిస్తే డాకూరి శ్రీనివాస్, డాకూరి అమ్రేష్, డాకూరి సత్తవ, డాకూరి నర్సవ్వలు లు మా భార్యాభర్తలపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి రెండు రోజులు గడిచిన ఆన్లైన్ చేయకపోవడంతో తన భర్త మోహన్ బుధవారం రోజునా బీబీపేట్ ఎస్ఐ ని కలవగా ఇది సివిల్ పంచాయతీ కోర్టులో చూసుకోండి అన్నాడని పేర్కొన్నారు. తిరిగి గురువారం ఆన్లైన్ రిసిప్ట్ కోసం వెళితే ఇప్పటివరకు ఆన్లైన్ చేయలేదని పోలీస్ స్టేషన్లో పోలీసులు తెలపడంతో వెంటనే 100 నెంబర్కు ఫోన్ చేయగా రిసీవ్డ్ కాపీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పీ స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు.



## కళాశాలలో చేర్పించాలని ప్రచారం

**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జూన్ 5** బిబిపేట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తరగతి పాసైన విద్యార్థులను చేర్పించాలని కోరుతూ బిబిపేటలో అధ్యాపకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యార్థులను కలుస్తూ కళాశాలలో చేరాలని అవగాహన కల్పించారు. విద్యార్థులకు దూర భారం తక్కువ అవడంమే కాకుండా మంచి విద్య బోధన అందిస్తామని ప్రిన్సిపల్ శంకర్ తల్లిదండ్రులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ శంకర్ అధ్యాపకులు శ్రీకాంత్, అఖిల్, రాధ, భాస్కర్ పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

తహశీల్దార్ దశరథ్

**ప్రజా జ్యోతి జుక్కల్ ప్రతినిది** భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహశీల్దార్ దశరథ్ అన్నారు. పెద్ద కొడపగల్ మండలంలోని లింగంపల్లి, పోచారం గ్రామలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో సాదా బైనామాలు, పౌతి విరాసత్, అసైన్డ్ భూములపై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. లింగంపల్లిలో 18, పోచారంలో 43 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ దశరథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రవికాంత్ ,ఆర్ఐ అంజయ్య, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

**బిబిపేట మండల్ ప్రజా జ్యోతి జూన్ 5** బిబిపేట్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో గురువారం భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ గంగాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో సాదా బైనమాలు పౌతి విరాసత్, అసైన్డ్ భూములపై దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. మరియు ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి ఒకటి లేదా రెండు చొప్పున మొక్కలను పెంచాలని అలాగే కాలుష్యం నివారణ కోసం పాటుపడాలని రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో తాహసిల్దార్ గంగాసాగర్ ఆర్ ఐ మరియు రికార్డు అసిస్టెంట్ మరియు రైతులు పాల్గొన్నారు




# ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరండి



### -అధ్యాపకుల ఇంటింటి ప్రచారం

**నాగిరెడ్డిపేట్,జూన్05(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చేరాలని కోరుతూ కళాశాల అధ్యాపకులు గురువారం మండలంలో వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇటీవల పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నివాసాలకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. తమ కళాశాలలో మౌలిక వసతులు ఉన్నాయని, అనుభవమైన అధ్యాపకులు ఉన్నారని వారు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో అధ్యాపకుల కొరత ఉండే కానీ ఈ సంవత్సరం మొత్తం అధ్యాపకుల కళాశాలలో విధుల్లో చేరారాని,కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ,హెచ్ఈసి అడ్మిషన్లు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు కళాశాలకు వెళ్లి వేలాది రూపాయలు ఫీజులు చెల్లించి నష్టపోవద్దని, ప్రభుత్వ కళాశాలలోని నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్ రెడ్డి,వినోద,సాహీన్ తదితరులు పాల్గొన్నారు.



# 'నిశిత'.. సిత్రాలు




(నిజామాబాద్ బ్యూరో – ప్రజాజ్యోతి ప్రతినిధి – ఎడ్ల సంజీవ్)

ప్రజాజ్యోతి : సారూ... మా బాబు ఆరవ తరగతి. మీ స్కూల్ లో జాయిన్ చేయాలి. ఫీజు ఎంత.?

నిశిత కరస్పాండెంట్ : ఆరవ తరగతికి రూ. 70 వేలు మాత్రమే. మీరు స్కూల్ కు వస్తే అన్ని వివరంగా చెబుతాం.

ప్రజాజ్యోతి : సారూ... సిలబస్ ఎలా ఉంటది సారు.

కారస్పాండెంట్ : సిబిఎస్ఈ సిలబస్. ఇది సెంట్రల్ సిలబస్. టెన్త్ వరకు అన్ని విధాలుగా సిద్ధం చేస్తాం. ఇది నిశిత ఇంటర్నేషనల్ కరస్పాండెంట్ చ్చిన సమాధానం. నిజానికి ఈ స్కూల్ కు సిబిఎస్ఈ అనుమతి లేదు. కానీ దర్జాగా కరపత్రం ముద్రించి పంపిణీ చేస్తున్నారు. దీనిపై ఫోన్ లో "ప్రజాజ్యోతి" ప్రతినిధి వివరణ కోరగా అనుమతి ఉందని చెప్పి సిబిఎస్ఈకి దరఖాస్తు చేసుకున్న లేఖను సగం వరకు కట్ చేసి వాట్సాప్ కు పంపారు. రిపోర్టర్ అని తెలియగానే అది కూడా డిలీట్ చేశారు. ఇది "నిశిత"ముగా పరిశీలిస్తే బయట పడిన నిశిత ఇంటర్నేషనల్ స్కూల్ బాగోతం. ఈ బాగోతంపై విద్యార్థి సంఘాలు జిల్లా అధికారులుకు ఫిర్యాదు చేశాయి.

## "శ్రీ చైతన్య" లేని సిలబస్

నిజామాబాద్ బైపాస్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ను "ప్రజాజ్యోతి ప్రతినిధి" వెళ్ళారు.. కరపత్రం చేతిలో పెట్టి ఈ సంవత్సరం సిబిఎస్ఈ సిలబస్ తో ప్రారంభిస్తున్నాం. నిజామాబాద్, బాన్సువాడలో ఉంది అని చెప్పారు. ఫీజుల వివరాలు పేపర్ మీద రాసి ఇచ్చారు. కానీ విద్యార్థి సంఘాల ఆందోళనతో బాన్సువాడ లోని స్కూల్ వివాదం జరిగింది. నిర్మాణంలో ఉన్న చైతన్య స్కూల్ కు ఈ ఏడాది సిబిఎస్ఈ అనుమతి రావడం గగనమే అని చెబుతున్నారు.

## లక్షల్లో ఫీజుల వసూళ్లు

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో సిబిఎస్ఈ సిలబస్ పేరుతో విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. నిశిత ఇంటర్నేషనల్ స్కూల్, శ్రీ చైతన్య, హెచ్పీఎస్, నారాయణ స్కూల్స్ కి అనుమతులు లేకున్నా సిబిఎస్ఈ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగించడమే కాకుండా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఇదంతా బహిరంగ రహస్యమే అయినా విద్యాశాఖ అధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. కోట్ల రూపాయల బ్యాంక్ రుణాలు తీసుకొని భవంతులు కడుతూ వాటిని తీర్చేందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు సిబిఎస్ఈ పేరు చెప్పి లక్షల రూపాయలు వసూల్ చేస్తున్నారు ఇది అసలు సంగతి. ఇందుకు నిలువుటద్దంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అమ్మ వెంచర్ లో ఉన్న నిశిత ఇంటర్నేషనల్ స్కూల్, కంటేశ్వర్ బైపాస్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్, చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో ఉన్న హెచ్పీఎస్ స్కూల్ నిలుస్తున్నాయి. అనుమతులు లేకున్నా సిబిఎస్ఈ పేరుతో మోసం చేస్తున్నాయి.


## సిబిఎస్ఈ అనుమతులున్న స్కూల్స్

ఎస్ఎస్ఆర్ నిజామాబాద్, జన్నేపల్లిలో, దాస్ నగర్ లోని నవ్య భారతి (ఎన్బీఎస్), అర్సపల్లిలోని నాలెడ్జ్ పార్క్, వినాయక నగర్ లోని ప్రెసిడెన్సీ స్కూల్. ఆర్మూర్ లోని క్షత్రియ, సేయింట్ అన్యానస్. కామారెడ్డి లోని ప్రొబేల్స్ స్కూల్స్‌కు మాత్రమే అనుమతి ఉంది.

## విద్యాశాఖ అధికారులపై ఆరోపణలు

సిబిఎస్ఈ లేకున్నా నడుపుకొంటున్న పలుబడా పాఠశాలలపై చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పలు విద్యాశాఖాధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత స్కూల్స్‌పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విద్యా సంఘాలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. మామూళ్లు అందుతున్నాయని ఆ మేరకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలొస్తున్నాయి.





GOVERNMENT OF TELANGANA
SCHOOL EDUCATION (GENL.I) DEPARTMENT

Letter No.3046/Genl.I/2025 Dated:09.05.2025

From
The Special Secretary to Government,
Education Department,
1st Floor, Dr. B.R. Ambedkar
Telangana State Secretariat,
Hyderabad.

To
The Correspondent & Management,
**Nishitha School,** Ammanagar,
Pangra(B) Village, Nizamabad Rural
Mandal, Nizamabad District.

Sir,

Sub:- School Education- Issue of No Objection Certificate to Nishitha School, Ammanagar, Pangra(B) Village, Nizamabad Rural Mandal, Nizamabad District for affiliation to the Central Board of Secondary Education (CBSE) for the classes from PP to VIII from the Academic Year 2025-26 - Regarding

... of the DEO., Nizamabad, Rc.No. 3078/B3/2024,



# కవితపై ఇంటెలిజెన్స్ ఆరా

## బిఆర్ఎస్ నేతలపై కన్ను భారీగా ఫ్లెక్సీల ఏర్పాటు

**నిజామాబాద్, ప్రజాజ్యోతి, జూన్ 5 :** నిజామాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పై ఇంటలిజెన్స్ అధికారులు ఆరా తీస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీని విభేదించి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే కొత్త పార్టీ పెడుతున్నారనే ప్రచారం కూడా ఉపందుకుంది. దీనికి తోడు పార్టీ నేతలు సైతం కవిత కార్యక్రమాలపై దృష్టి సారించారు. నందిపేట్ మండలం సి హెచ్ కొండూరు లో లక్ష్మి నరసిన్హా స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలకు రెండు రోజులుగా హాజరు అవుతున్నారు. రెండు రోజులు నిజామాబాద్ లో ఉంటున్న కవితను బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎవరెవరు కలుస్తున్నారు. కీలక నేతలు ఎవరైనా చర్చలు చేస్తున్నారా అని ఆరా తీస్తున్నారు. మరోపక్క ఇంటలిజెన్స్ అధికారులు సైతం కుపీలాగుతున్నారు. బిఆర్ఎస్ నేతలు వారి అనుచరుల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు.

## అర్బన్ అధ్యక్షుడు ఇంట్లో...

బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఎమ్మెల్సీ కవితకు దూరంగా ఉండగా నిజామాబాద్ అర్బన్ అధ్యక్షుడు సిర్ప రాజు ఇంట్లో అతిత్యం స్వీకరించనున్నారు. గురువారం తాజా మాజీ మేయర్ నీతు కిరణ్ ఇంటికి వెళ్లారు. అలాగే కార్పొరేటర్ ధర్మపురి తల్లి చనిపోవడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు.